
ఆంధ్రజ్యోతి
***
ANDHRAJYOTHY



హెల్ప్‌లైన్ నంబర్లు
దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు
గుడ్డు డజన్ ధర: 70

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.114	165	188
సూర్యాపేట	రూ.135	173	200
నల్లగొండ	రూ.119	173	196

ఉష్ణోగ్రత గరిష్ఠం 30.0 । కనిష్ఠం 20.0

యాసంగి సీజన్ ప్రారంభమైంది. గత ఏడాది పలు ప్రాంతాల్లో ఎరువుల కొరత నెలకొని రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ఆ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని, రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. ఎరువుల కొరత రాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎరువులు, విత్తనాల దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సీజన్ ముగిసే వరకు దుకాణాల్లో తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. దుకాణా ల్లో నిల్వలు, స్టాక్‌రిజిస్టర్లను ఎప్పటికప్పుడు పోల్చిచూస్తున్నారు.

- (ఆంధ్రజ్యోతి-యాదాద్రి/ నల్లగొండ/ సూర్యాపేట సిటీ)

ఎరువుల నిల్వలపై నిఘా

- కొరత సృష్టించకుండా చర్యలు
- నిరంతరం విక్రయాలపై పర్యవేక్షణ
- ఎమ్మార్పీకే విక్రయించాలని ఆదేశం
- ఈ-పాస్ యంత్రాలతోనే విక్రయాలు





వివరాలు మెట్రిక్ టన్నుల్లో

జిల్లా	యూరియా	డీఏపీ	ఎంవోపీ	కాంప్లెక్స్	ఎస్ఎస్‌పీ
యాదాద్రి	11,391	1,312	1,028	4,992	-
సూర్యాపేట	10,924	2,621	651	11,731	624
నల్లగొండ	36,670	3,000	3,200	15,000	913

దుకాణాల్లో తనిఖీలు చేపట్టేందుకు వ్యవసాయ అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఈ మేరకు ఏవోలు, ఏడీఏలు వారానికి 10 చొప్పున దుకాణాలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. జిల్లా వ్యవసాయ అధికారి వారానికి ఐదు దుకాణాల్లో ఎరువుల విక్రయాలను పర్యవేక్షించి, సమీక్షించాల్సి ఉంటుంది. వారంలో రెండు రోజుల పాటు ఎరువుల నిల్వల వివరాలు సక్రమంగా నమోదు చేస్తున్నారా? దిగుమతి చేసుకున్న స్టాక్‌కు, విక్రయించిన స్టాక్‌ల మధ్య తేడా ఉందా? అన్న అంశాలను పరిశీలించనున్నారు. అదేవిధంగా ఎరువులను ఎమ్మార్పీకే విక్రయించేందుకు, సకాలంలో సరఫరా చేసేందుకు జిల్లాయంత్రాంగం చర్యలు చేపట్టింది. ఎరువులను అధికధరలకు విక్రయిస్తే డీలర్లపై చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేసింది.

ఈ-పాస్ యంత్రాల ద్వారానే

ఈ-పాస్(ఎలక్ట్రానిక్ పాయింట్ ఆఫ్ సేల్) ద్వారానే ఎరువులు, విత్తనాలను విక్రయించి ఎప్పటికప్పుడు రికార్డులను ఆన్‌లైన్ నమోదు చేయాల్సి ఉంటుంది. ఎరువులు, విత్తనాల విక్రయాల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండటానికి ఈ-పాస్ యంత్రాలను వినియోగిస్తున్నారు. ఈ యంత్రాల ద్వారా విక్రయాలతో స్టాక్ నిల్వలు, ఎంత విక్రయం, ఇంకా ఎంత అవసరం అనేది స్పష్టత వస్తుండటంతో కొంత మేరకు సమస్యలు తొలగిపోయాయని తెలుస్తుంది. అయినప్పటికీ కొంతమంది వ్యాపారులు అక్రమాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్నారన్నా ఆరోపణలు ఉన్నాయి. ప్రతీ వ్యవసాయ సీజన్‌లో కంటే వానాకాలం, యాసంగి సీజన్లలో ముందస్తుగానే ఎరువులను, విత్తనాలను జిల్లాలో రైతుల అవసరాలకు, పంట విస్తీర్ణానికి అనుగుణంగా నిల్వలను అందుబాటులో ఉంచాల్సి ఉంటుంది.

యాదాద్రి జిల్లాలో..

యాదాద్రిభువనగిరి జిల్లాలో మొత్తం 17మండలాలు ఉన్నాయి. ఇప్పటివరకు 2.26లక్షల ఎకరాలకు వరకు వరితో పాటు పలుపంటలను సాగుచేశారు. మొత్తం 195విత్తన, ఎరువుల డీలర్ షాపులు ఉన్నాయి. వీటిలో పీఏసీఎస్, ఏఆర్ఎస్‌కేతో పాటు ప్రైవేట్ డీలర్లు ఉన్నారు. వ్యవసాయ అధికారుల బృందం జిల్లాలోని ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి, ఎరువుల విక్రయాలను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు జిల్లాలోని డీలర్ల వద్ద ఉన్న పాత స్టాక్ వివరాలను సేకరిస్తున్నాయి. డీలర్ల వద్ద ఉన్న పాత స్టాక్‌ను అదే ధరలకు రైతులకు విక్రయించాలని ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది డీలర్ల వద్ద మిగిలిన ఎరువులను పాత ధరలకే విక్రయించాలని, కొత్త ధరలకు విక్రయించరాదని స్పష్టం చేశారు. కృత్రిమ ఎరువుల కొరతను సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు.

సూర్యాపేట జిల్లాలో 400 దుకాణాలు..

యాసంగిలో సూర్యాపేట జిల్లాలో 3 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేశారు. ఇందులో అత్యధికం గా వరి పంటను సాగు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 400 కు పైగా ఎరువుల దుకాణాలు ఉన్నాయి. మొత్తం 152.289 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, 26,552 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ప్రస్తుతం ఎరువుల దుకాణాల్లో ఉన్నాయి. ఇప్పటికే 7,178 మెట్రిక్ టన్నులు విక్రయించారు.

జిల్లాలో ...

నల్లగొండ జిల్లాలో 925 లైసెన్స్ కలిగిన ఎరువుల దుకాణాలు ఉన్నాయి. పెద్ద దుకాణాలతో పాటు గ్రామీణప్రాంతాల్లో నూ ఎరువుల దుకాణాలు ఉన్నాయి. గతంలో పర్యవేక్షణ లేక ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. గత ఏడాది సెప్టెంబరులో ఎరువుల నిల్వలను పరిశీలించకుండానే 8 మంది వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి నిల్వలు ఉన్నట్లు రిపోర్టు ఇవ్వడంతో సమస్యలు ఏర్పడ్డాయి. యూరియ కోసం రైతులు రోడ్లపై ఆందోళన చేయగా అధికారులు మాత్రం ఎరువులు ఉన్నట్లు తప్పుడు నివేదిక ఇచ్చారు. దీంతో అప్పట్లో ప్రభుత్వం ఎనిమిది మంది అధికారులను విధుల నుంచి తొలగించింది. ఈ నేపథ్యంలోనే జిల్లాలో వారం వారం ఏవోతో పాటు ఏడీఏలు 10దుకాణాలను తనిఖీ చేయడం ప్రారంభించగా జిల్లా వ్యవసాయ అధికారి ఐదు దుకాణాలను తప్పనిసరిగా తనిఖీ చేయాల్సి వస్తోంది. అధికారులు తప్పుడు నివేదికలు ఇచ్చి సస్పెండ్ అయిన అనంతరం జిల్లాలో వ్యవసాయ అధికారులు నూతనంగా దుకాణాల తనిఖీని సందర్శించడం మొదలు పెట్టారు. ఇదే విధానం రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. నల్లగొండ జిల్లాలో ఈ సీజన్‌లో 56 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉన్నాయి. ఇదిలా ఉండగా అడవిదేవులపల్లి మండలంలోని ఫర్టిలైజర్స్ దుకాణాలను ఏడీఏ పోరెడ్డి నాగమణి మంగళవారం తనిఖీ చేశారు.

పారదర్శకంగా ఎరువుల విక్రయాలు

జిల్లాలో ఈ-పాస్ విధానం ద్వారా ఎరువుల విక్రయాలను కొనసాగిస్తున్నాం. పారదర్శకంగా ఎరువుల విక్రయం జరుగుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడంతో పాటు ప్రతీ వారం తనతో పాటు ఏవోలు, ఏడీఏలు దుకాణాల తనిఖీలు చేస్తున్నాం. ఎమార్పీకి మించి ఎరువుల విక్రయం చేస్తే చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన ధరను మాత్రమే చెల్లించి ఎరువులను కొనుగోలు చేయాలి.

అందుకు సంబంధించిన బిల్లు రైతు తప్పనిసరిగా వ్యాపారి, డీలర్ నుంచి తీసుకోవాలి. ఎరువుల విక్రయంపై పర్యవేక్షణ, నిఘా ఉంటుంది.

- పీ శ్రవణ్‌కుమార్, జేడీఏ నల్లగొండ

పోచంపల్లి ఇక్కత్

చీరలకు విశ్వఖ్యాతి



ఇక్కత్ చీరలను పరిశీలిస్తున్న విదేశీ పర్యాటకులు

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ పట్టు చీరలకు ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందని ఇంగ్లాండ్‌కు చెందిన మిస్ మేరియన్, జానె అనే పర్యాటకులు కితాబుఇచ్చారు. భారత్ పర్యటనలో భాగంగా ఏడు వారాలపాటు దేశంలోని వివిధ ప్రాంతాలను పర్యటిస్తూ వారు మంగళవారం యాదాద్రి-భువనగిరి జిల్లాలోని చేనేత పట్టుచీరల ఉత్పత్తి కేంద్రమైన భూదాన్‌పోచంపల్లిని సందర్శించారు. పోచంపల్లి సహకార సంఘంలోని చేనేత టైఅండ్‌డై ఇక్కత్ పట్టుచీరలను పరిశీలించారు. చేనేత పట్టుచీరల డిజైన్లను, నాణ్యతను పరిశీలించి చేనేత కళాకారుల అద్భుతమైన కళాప్రతిభను వారు ప్రశంసించారు. కార్యక్రమంలో జిల్లా చేనేత, జౌళీ శాఖ ఏడీ విద్యాసాగర్, డీవో ప్రసాద్, సహకార సంఘం మేనేజర్ రుద్ర ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎస్ఎంసీ ఎన్నికలకు బ్రేక్

భువనగిరి టౌన్, జనవరి 23: ప్రభుత్వ పాఠశాలల నిర్వహణలో తల్లిదండ్రులను భాగస్వాములు చేసే లక్ష్యంతో ఏర్పాటుచేసిన పాఠశాల యాజమాన్య కమిటీ (ఎస్ఎంసీ)ల ఎన్నికలను నిలిపివేస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఈ నెల 29న జరుగాల్సిన ఎస్ఎంసీ ఎన్నికలకు బ్రేక్ పడింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు ఎన్నికలను నిర్వహించవద్దని డీఈవోలు, ప్రధానోపాధ్యాయులకు ఉత్తర్వులు జారీ చేశారు. షెడ్యూల్ ప్రకారం 24న ఓటర్ల తుదిజాబితా ప్రదర్శన, 29న ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. విద్యాశాఖ నిర్ణయంతో ఉమ్మడి జిల్లాలోని 3,235 పాఠశాలల్లో ఎస్ఎంసీ ఎన్నికలు నిలిచిపోయాయి.వాటిలో 4,18,789మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2019 డిసెంబరులో ఎన్నికైన ఎస్ఎంసీ కమిటీల గడువు 2021 డిసెంబరుకే ముగిసినా అప్పటినుంచి ప్రతీ 6 మాసాలకు గడువును పొడగించగా, తుదిగడువు గత డిసెంబరుతో ముగియగా, నూతన కమిటీల కోసం ఎన్నికలు నిర్వహించే క్రమంలో విద్యాశాఖనిర్ణయంతో నిలిచాయి.

'కిష్టరాయన్‌పల్లి ' పనులను

అడ్డుకోవద్దు

- భూ నిర్వాసితులకు న్యాయం జరుగుతుంది
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



రాజగోపాల్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న భూనిర్వాసితులు

మర్రిగూడ, జనవరి 23: డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా కిష్టరాయిన్‌పల్లి ప్రాజెక్టులో ముంపునకు గురైన భూనిర్వాసితులు అధైర్యపడొద్దని, న్యాయ జరుగుతుందని, రిజర్వాయర్ పనులకు సహకరించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే వెళ్తున్నారని తెలుసుకున్న మండలంలోని లక్ష్మణాపురం భూనిర్వాసితులు ఎమ్మెల్యేను కలిశారు. పునరావాసం, ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ప్యాకేజీకి సంబంధించిన పరిహారంపై అందించి న్యాయం జరిగే విధంగా చూడాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం ముఖ్యంగా ప్రాజెక్టులో భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో గతంలో తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పునరావాసం కల్పించడంలో ఆర్‌అండ్‌ఆర్ ప్రత్యేక ప్యాకేజీ అందించడంలో న్యాయం చేయలేదన్నారు. ఇప్పటికైనా భూనిర్వాసితులు అధైర్య పడవద్దన్నారు. ఈయన వెంట భూనిర్వాసితులు గడ్డి యాదయ్య, గడ్డి శ్రీను, బాడిగ శ్రీను, నర్సింహ్మా, చైర్మన్ నర్సిరెడ్డి, ముత్యాలు, శ్రీరాములుతో పాటు జడ్పీటీసీ ఏవీ రెడ్డి, వైస్ ఎంపీపీ రజనీవెంకన్నలు ఉన్నారు.

ఎడమకాల్వకు నీటిని

విడుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- మిర్యాలగూడ ఆర్డీవో కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

6

అవిశ్వాసానికి జైకొట్టారు

- నెగ్గిన భువనగిరి, నేరేడుచర్ల మునిసిపల్ అవిశ్వాస తీర్మానాలు
- చైర్మన్ పీఠం కోసం మొదలైన రాజకీయాలు



భువనగిరి, నేరేడుచర్లలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన మునిసిపల్ కౌన్సిలర్లు

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి. ఎత్తులకు పైఎత్తులు వేస్తూ అధికార పీఠాన్ని దక్కించుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇన్నాళ్లు తమ వెంటే ఉన్న కౌన్సిలర్లు పక్కపార్టీలకు జంప్ కావడంతో రాజకీయ సమీకరణలు మారి చైర్మన్ పీఠాలు చేజారిపోతున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి.

భువనగిరి టౌన్, జనవరి 23: భువనగిరి మునిసిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్‌చైర్మన్ చింతల కిష్టయ్యపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఆర్డీవో అమరేందర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ప్రత్యేక సమావేశం మంగళవారం మునిసిపల్ కౌన్సిల్ హాల్‌లో జరిగింది. 35 మంది కౌన్సిల్ సభ్యులకు చైర్మన్, వైస్ చైర్మన్‌పై బీఆర్ఎస్ అసంతృప్త కౌన్సిలర్లు 16 మంది, కాంగ్రెస్ తొమ్మిది మంది, బీజేపీ ఆరుగురు మొత్తం 31 మంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. ఈ మేరకు నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి 31మంది హాజరై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా చేతులెత్తారు. చైర్మన్, వైస్‌చైర్మన్ అవిశ్వాస తీర్మాణాలను వేర్వేరుగా ప్రిసైడింగ్ అధికారి అమరేందర్ ప్రతిపాదించగా సమావేశానికి హాజరైన 31 మంది కౌన్సిలర్లు చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. దీంతో గత నాలుగేళ్లుగా పదవీలో ఉన్న చైర్మన్, వైస్ చైర్మన్ మంగళవారం నుంచి హోదా కోల్పోయారు. ఇటీవల చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు బీఆర్ఎస్‌కు చెందిన ఏవీ కిరణ్‌కుమార్, చెన్న స్వాతి సమావేశానికి గైర్హాజరయ్యారు. అయితే అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఈ నెల 20న వారిద్దరూ చేసిన రాజీనామా లేఖలను పరిగణనలోకి తీసుకోవడంలేదని మునిసిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డి తెలిపారు.

క్యాంప్ నుంచి నేరుగా సమావేశానికి..

మునిసిపల్ పాలకపక్షంగా ఉన్న బీఆర్ఎస్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసానికి కారణమైన అదే పార్టీకి చెందిన అసంతృప్త 16 మంది కౌన్సిలర్లు నేరుగా క్యాంప్ నుంచి మునిసిపల్ కార్యాలయాని కి చేరుకున్నారు. అనంతరం కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్లు వేర్వేరుగా కార్యాలయానికి వచ్చారు. ఉదయం 11గంటలకు ప్రారంభమైన అవిశ్వాస తీర్మాన సమావేశం 20నిమిషాల వ్యవధిలో ముగిసింది. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం వద్ద పట్టణ ఇన్‌స్పెక్టర్ ఎస్.సుధీర్ కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కౌన్సిలర్ల అనుచరులు, నూతన చైర్మన్, వైస్‌చైర్మన్ ఆశావాహుల మద్దతుదారులు అధికసంఖ్యలో మునిసిపల్ కార్యాలయానికి వచ్చారు. సమావేశం హాల్‌లోకి సభ్యులను మాత్రమే అనుమతించారు.

మారుతున్న సమీకరణలు

మునిసిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లపై ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గడంతో ఇప్పటివరకు ఉన్న సమీకరణలు మారుతున్నట్లు తెలుస్తోంది. చైర్మన్, వైస్‌చైర్మన్‌ను గద్దె దించేందుకు పార్టీలకతీతంగా కలిసి పనిచేసిన బీఆర్ఎస్ అసంతృప్త, కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల మధ్య ఇప్పటివరకు ఉన్న సఖ్యతకు బీటలు వారినట్లు తెలుస్తోంది.

నేరేడుచర్లలో నెగ్గిన అవిశ్వాసం

నేరేడుచర్ల: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. మొత్తం కౌన్సిలర్లు 14 మంది ఉండగా, ఎక్స్‌అఫీషియో సభ్యులు ఇద్దరున్నారు. 16 మందికి 13మంది హాజరుకాగా వారంతా చేతులెత్తి అవిశ్వాస తీర్మాణానికి మద్దతు పలకడంతో జయబాబు తన పదవిని కోల్పోయారని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు.

పార్టీ బలాబలాలు

అవిశ్వాసంలో కాంగ్రెస్ పార్టీ నెగ్గేందుకు, బీఆర్ఎస్ చైర్మన్‌ను గద్దె దింపేందుకు కౌన్సిలర్లు క్యాంపు బాటపట్టారు. మునిసిపాలిటీలో 15 వార్డులుండగా, 13వ వార్డు కౌన్సిలర్, వైస్ చైర్మన్ పదవులకు చల్లా శ్రీలతారెడ్డి రాజీనామా చేయడంతో ఒక కౌన్సిలర్ ఖాళీ అయ్యింది. దీంతో 14 మంది కౌన్సిలర్లు ఉన్నారు. 14 మందిలో చైర్మన్ జయబాబును మినహాయిస్తే 12మంది కౌన్సిలర్లు క్యాంపులోకి వెళ్లిపోయారు. 23వ తేదీన నేరుగా క్యాంపు నుంచి మునిసిపాలిటీకి చేరుకున్నారు. 15 వార్డులకు గాను 7 కాంగ్రెస్, 7 బీఆర్ఎస్, 1 సీపీఎంలు గెలుపొందాయి. బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన శ్రీలత రాజీనామాతో బీఆర్ఎస్ బలం 6కు చేరింది. సీపీఎం, కాంగ్రెస్‌లు పొత్తు ఉండడంతో వారి సంఖ్య బలం 8గా ఉంది. ఇటీవల కాలంలో బీఆర్ఎస్‌కు చెందిన అలుక సరిత, బాషా, కుంకు సులోచన కాంగ్రెస్‌లో చేరారు. దీంతో వారి బలం 11కు చేరింది. 14వ వార్డు కౌన్సిలర్ వేమూరి నాగేవణి, 9వ వార్డు కౌన్సిలర్ అమరవరపు లలితలు బీఆర్ఎస్‌లోనే ఉన్నా కాంగ్రెస్‌కు మద్దతు పలికారు. దీంతో జయబాబు ఒక్కరే మిగిలిపోయారు. ఎక్స్ అఫీషియోగా ఉన్న సభ్యులలో కేవీపీ రాంచందర్‌రావు పదవీకాలం ముగియడం, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాజీనామా చేయడం, శానంపూడి సైదిరెడ్డి ఓడిపోవడంతో పాటు పదవీకాలం ముగిసిన ఎమ్మెల్సీ బోడికంటి వెంకటేశ్వర్లు ఓటు హక్కును కోల్పోయారు. ఎమ్మెల్సీ శేరి శుభాష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్‌లు సభ్యులుగా కొనసాగుతున్నారు. వీరిద్దరితోపాటు జయబాబు కూడా గైర్హాజరయ్యారు. హాజరైన 13 మంది సభ్యులు అవిశ్వాసానికి అనుకూలంగా ఓటు వేశారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నల్లగొండ టౌన్, జనవరి 23 : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్, గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ 2024-25 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ సర్వసభ సమావేశాన్ని ఆయన అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నకరేకల్ శాఖ గ్రంథాలయలో పలు విషయాలపై చర్చించారు. అనంతరం అదనపు కలెక్టర్ గ్రంథాలయ పాఠకులతో గ్రంథాలయంలో వసతులు, సేవలపై చర్చించారు. సమావేశంలో డీఈవో బిక్షపతి, వయోజన విద్యాశాఖ ఉపసంచాలకులు నరసింహారెడ్డి, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి పీ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బాలమ్మ, సిబ్బంది నరసింహారెడ్డి, శ్రవణ్ కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

విద్యారంగ కార్పొరేటీకరణను ప్రతిఘటించండి

పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు బొల్లురి కిరణ్‌కుమార్



పీడీఎస్‌యూ జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్‌కుమార్

నల్లగొండ టౌన్, జనవరి 23 : విద్యారంగాన్ని ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ చేయడాన్ని విద్యార్థులు పోరాటాల ద్వారా ప్రతిఘటించాలని ప్రగతిశీల ప్రజాతంత్ర విద్యార్థి సంఘం(పీడీఎస్‌యూ) రాష్ట్ర అధ్యక్షుడు బొల్గూరి కిరణ్‌కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ లెక్చరర్స్ భవనంలో మంగళవారం నిర్వహించిన సంఘం జిల్లా మహాసభల్లో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిధానం-2020 పేరుతో బహుళజాతి సంస్థలకు, కార్పొరేట్లకు విద్యారంగాన్ని పూర్తిగా దాసోహం చేసేలా మార్పులు తెస్తోందన్నారు. దీనిని విద్యార్థులు ముక్తకంఠంతో ప్రతిఘటించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నతవిద్యను చేరుకునేలా అన్నిరకాల మౌలిక సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా పీడీఎస్‌యూ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొల్గూరి అనిల్ కుమార్, ప్రధానకార్యదర్శిగా వర్కటపు సైదులు, ఉపాధ్యక్షులుగా బి.వినీత్‌కుమార్, సహాయ కార్యదర్శిగా కన్నెబోయిన అంజిబాబు, కోశాధికారిగా యు. సాయి, జిల్లా కమిటీ సభ్యులుగా బి.నుసేన, గడ్డం ధనుజ, రవి, నందినిలతో పాటు మరో ఇద్దరు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

హాలియా, జనవరి 23 : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని జిల్లా విద్యాశాఖాధికారి బిక్షపతి అన్నారు. మంగళవారం హాలియాలోని టైం పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరం స్పోర్ట్స్ మీట్‌ను ఎస్ఐ శోభన్‌బాబుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలతో స్నేహసంబంధాలు మెరుగుపడతాయని, విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి క్రీడల్లో పాల్గొనాలన్నారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో బాలునాయక్, పాఠశాల డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కోటిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి భిక్షపతి

పులుల సంరక్షణలో అమ్రాబాద్‌కు దేశంలో రెండోస్థానం

- ఐఎఫ్ఎస్, జాతీయ పులుల సంరక్షణ విభాగం సభ్యులు యోగేష్, అలోక్‌కుమార్
- సాగర్ అర్బన్ పార్క్ సఫారీ కోసం వాహనం ఏర్పాటు



జెండాఊపి సఫారీ వాహనాలను ప్రారంభిస్తున్న అధికారులు

నాగార్జునసాగర్, జనవరి 23 : పులుల సంరక్షణ, పులుల సంఖ్యలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలో రెండో స్థానంలో ఉందని జాతీయ పులుల సంరక్షణ విభాగం సభ్యులు డాక్టర్ యోగేష్‌కుమార్, అలోక్‌కుమార్ అన్నారు. మంగళవారం సాగర్ డివిజన్ అటవీ శాఖ కార్యాలయంలో పెట్రోలింగ్ కోసం రూ.12 లక్షలతో,అలాగే అర్బన్ పార్క్‌లో పర్యాటకులు తిరగడానికి రూ.15 లక్షలతో మరో సఫారీ వాహనాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీవో సర్వేశ్వర్ మాట్లాడుతూ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని అచ్చంపేట, నాగర్‌కర్నూల్ మన్ననూరు, మద్దిమడుగు, నాగార్జునసాగర్ అటవీ ప్రాంతాల్లో వారం రోజులుగా పర్యటించి పులుల జాడను గమనించామన్నారు.

అమ్రాబాద్ అటవీప్రాంతంలో పులుల సంరక్షణ ఇంకా మెరుగుపడాలని కోరారు. దేశంలో రెండో స్థానంలో ఉన్నందుకు అమ్రాబాద్ టైగర్ రిజ ర్వ్ ఫారెస్ట్‌కు అవార్డులు కూడా వచ్చాయన్నారు. సాగర్ డివిజన్ పరిధిలోని రెండు, మూడు రోజుల్లో అర్బన్ పార్క్‌లో సఫారీ వాహనాన్ని ప్రారంభించి, పర్యాటకులకు అందుబాటులోకి తెస్తామన్నారు. నెల్లికల్ వ్యూపాయింట్‌కు నాలుగు కిలోమీటర్లు, అర్బన్ పార్క్‌లో తిరగడానికి ఏడు కిలోమీటర్లు ఈ వాహనాన్ని ఉపయోగిస్తామన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట చీఫ్ కన్జర్వేటర్ ఎన్ క్షితజ, నల్లగొండ కన్జర్వేటర్ శివానీ డొంగ్రా, డీఎఫ్‌వో రాజేశ్వర్ పెట్ల, నాగర్‌కర్నూల్ డీఎఫ్‌వో రోహిత్, అచ్చంపేట ఎసీఎఫ్ తిరుమలరావు, సాగర్ ఎఫ్‌డీవో సర్వేశ్వర్‌రావు, అచ్చంపేట ఎఫ్‌డీవో శ్రీనివాస్, సాగర్, దేవరకొండ, కంబాలపల్లి ఎఫ్ఆర్‌వోలు రాఘవేందర్‌రావు, సాయిప్రకాష్, భాస్కర్, ఎఫ్ఎస్‌వో రమేష్, ఎఫ్‌బీవో రవీందర్‌రెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల విద్యార్థిని మృతిపై విచారణ

కొండమల్లేపల్లి, జనవరి 23: నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో 9వ తరగతి విద్యార్థిని భార్గవి మృతిచెందడంతో కొండమల్లేపల్లి ఎస్ఐ వీరబాబు పాఠశాలలో మంగళవారం విచారణ నిర్వహించారు. విద్యార్థులు, ప్రిన్సిపాల్ నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. భార్గవి స్నేహితులు, ఉపాధ్యాయులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

బొమ్మలరామారం, అడ్డగూడూరు, నార్కట్‌పల్లి జనవరి 23: యాదాద్రిభువనగిరి, నల్లగొండ జిల్లాల్లో మంగళవారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతిచెందారు. యాదాద్రిభువనగిరి జిల్లా బొమ్మల రామారం మండలంలోని చీకటిమామిడి- యాదగిరిగుట్ట రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడు మృతిచెందాడు. జలాల్‌పురం గ్రామానికి చెందిన దివ్యాంగుటైన మోటె ఐలయ్య తన వికలాంగుల వాహనంపై మండలకేంద్రం నుంచి తన గ్రామానికి వెళ్తుండగా మండలకేంద్రానికి చెందిన నాగిరెడ్డి ప్రేమ్‌కుమార్‌రెడ్డి, వెంకటేష్ యాదగిరిగుట్ట దేవస్థానం నుంచి బైక్‌పై బొమ్మలరామారం వైపు వస్తున్నారు. మండల కేంద్రం శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో దివ్యాంగుడు మోటె ఐలయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. తీవ్రంగా గాయపడిన ప్రేమ్‌కుమార్‌రెడ్డి, వెంకటేష్‌ను అంబులెన్స్‌లో ఈసీఐఎల్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఐలయ్య కుటుంబానికి న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్థులు సాయంత్రం 5గంటల నుంచి రాత్రి 9గంటల వరకు సుమారు నాలుగు గంటల పాటు రోడ్డుపై బైఠాయించారు. పోలీసులు, గ్రామపెద్దలు మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

శుభకార్యానికి వెళ్లి వస్తుండగా..

అడ్డగూడూరు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన కన్నెబోయిన లింగయ్య(62) నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని లింగోటంలో శుభకార్యానికి వెళ్లి స్వగ్రామానికి వస్తుండగా అడ్డగూడూరు మండలంలోని మానాయికుంటా గ్రామ శివారులో మంగళవారం రాత్రి బైక్ అదుపు తప్పి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం 108లో సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు.

రోడ్డు యూటర్న్ చేస్తుండగా

నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండలంలోని ఇస్మాన్‌పల్లికి చెందిన రేకల పాపయ్య (54) తన సోదరుడు మధుసూదన్‌తో కలిసి పని నిమిత్తం బైక్‌పై నార్కట్‌పల్లికి వచ్చారు. పట్టణ శివారు చింతల్ వద్ద ఓ హోటల్‌లో భోజనం చేసి బయలు దేరారు. గోపలాయపల్లి ఆలయానికి వెళ్లే ఆర్చి ఎదురుగా ఉన్న జంక్షన్ వద్ద నార్కట్‌పల్లి వైపునకు యూటర్న్ చేస్తుండగా అదే దారిలో వెనుక నార్కట్‌పల్లి వైపు నుంచి చిట్యాల వైపుకు వెళ్తున్న లారీ ఢీ కొట్టింది. మధుసూదన్ బైక్ నడుపుతుండగా వెనుక కూర్చున్న పాపయ్య ఎగిరి రోడ్డుపై పడిపోయాడు. పాపయ్య తలకు గాయాలు కావడంతో నార్కట్‌పల్లి లోని కామినేని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందాడు. మధుసూదన్‌కు గాయాలయ్యాయి. పాపయ్య కుమారుడు శ్రవణ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నర్సిరెడ్డి తెలిపారు.

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
ఆట్రియమ్ - గచ్చిబౌలి
ఎస్2 నోవు - మల్లాపూర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్వ - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
మంజీరామాల్ - కూకట్‌పల్లి
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్ - అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
లక్ష్మీనరసింహ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎస్ - గచ్చిబౌలి
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్

నకిలీ 'పోచంపల్లి'!

పోచంపల్లి ఇక్కత్ పేరిట ప్రింటింగ్ చీరలు

భూదాన్‌పోచంపల్లిలో విజిలెన్స్ తనిఖీలు

200 ప్రింటింగ్ చీరలు సీజ్

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23: పోచంపల్లి ఇక్కత్ పేరిట విక్రయిస్తున్న 200 ప్రింటింగ్ చీరలను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రూ.30వేల విలువైన చీర రూ.1,200, రూ.7 వేల విలువైన చీర రూ.300కే విక్రయిస్తున్నట్లు గుర్తించారు. పోచంపల్లి ఇక్కత్ బ్రాండ్ పేరుతో నకిలీ పట్టు చీరలు అమ్ముతున్నారనే ఫిర్యాదుతో తెలంగాణ ఎన్‌ఫోర్స్‌మెంట్, హ్యాండ్లూమ్, టెక్స్‌టైల్స్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశం ఆధ్వర్యంలో విజిలెన్స్ అధికారులు యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలోని వస్త్ర దుకాణాల్లో తనిఖీలు నిర్వహించారు. సూరత్ తదితర ప్రాంతాల నుంచి ప్రింటింగ్, పవర్‌లూమ్ మిల్లులపై తయారైన వస్త్రాలను చేనేత వస్త్రాలుగా, పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలుగా విక్రయిస్తున్న దుకాణదారులకు నోటీసులు జారీ చేసి వారి నుంచి వస్త్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్థానిక ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ - ఏకే ఎల్‌బీ హ్యాండ్లూమ్ మార్కెట్‌లోని పలు వస్త్ర దుకాణాలను పట్టణంలోని ప్రధాన రహదారిపై గల మరి కొన్ని వస్త్ర దుకాణాలపై దాడులు జరిపి నకిలీ చీరలు, ప్రింటింగ్ చీరలు, మిల్లు వస్త్రాలను సీజ్ చేశారు. పట్టణంలోని 12 దుకాణాల నుంచి సుమారు 200 ప్రింటింగ్ చీరలను స్వాధీనం చేసుకున్నారు. చేనేత రిజర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంఘించడంతో పాటు పోచంపల్లి ఇక్కత్ చీరల డిజైన్లను ప్రింటింగ్ చేసిన వస్త్రాలను విక్రయించడం నేరమని వెంకటేశం చెప్పారు. చేనేత రక్షణ చట్టం సెక్షన్-6 కింద వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. జియోగ్రాఫికల్ ఇండికేషన్ యాక్ట్-జీఐఏ (పేటెంట్ హక్కులు) కలిగిన పోచంపల్లి చేనేత టైఅండ్‌డై ఇక్కత్ వస్త్రాల డిజైన్లను కొందరు బడా మిల్లు వ్యాపారులు ప్రింటింగ్ చేసి అతి చౌక ధరకు విక్రయిస్తూ తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని ఇటీవల భూదాన్‌పోచంపల్లి సందర్శించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు చేనేత కార్మికులు విన్నవించుకున్నారు. ఇదే సమస్యపై 'పేటెంట్‌కు పోటు.. చేనేతకు చేటు' శీర్షికన ఈ నెల 15న 'ఆంధ్రజ్యోతి'లో ప్రత్యేక కథనం ప్రచురితమైంది. నకిలీ చీరల విక్రయాలను నియంత్రించాలని తనిఖీలు నిర్వహిస్తున్నట్లు వెంకటేశం చెప్పారు.



వస్త్ర దుకాణాల్లో తనిఖీ నిర్వహిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వెంకటేశం

అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తారు

భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో నెగ్గిన తీర్మానాలు

- అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు
- కొత్తగూడెంలో అవిశ్వాసానికి కలెక్టర్‌కు వినతి పత్రం
- మీర్‌పేటలోనూ తీర్మానం ప్రవేశపెట్టేందుకు రంగం సిద్ధం

(ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మునిసిపల్ రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. భువనగిరి జిల్లా భువనగిరి, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో మంగళవారం పెట్టిన అవిశ్వాస తీర్మానాలు నెగ్గాయి. భువనగిరి మునిసిపాలిటీలో మొత్తం 35 మంది కౌన్సిలర్లు ఉండగా, స్థానిక ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 15, కాంగ్రెస్‌కు 11, బీజేపీకి 7, ఇతరులు ఇద్దరు గెలిచారు. ప్రస్తుతం బీఆర్ఎస్ తరఫున 20, కాంగ్రెస్ నుంచి 9, బీజేపీ నుంచి ఆరుగురు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అవిశ్వాస తీర్మానానికి వీరిలో 31 మంది హాజరయ్యారు. తీర్మానాన్ని బలపరుస్తూ అంతా (బీఆర్ఎస్ 16, కాంగ్రెస్ 9, బీజేపీ 6) చేతులెత్తారు. దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గిందని ప్రిసైడింగ్ అధికారి ప్రకటించారు. సమావేశానికి చైర్మన్, వైస్‌చైర్మన్‌తోపాటు వారికి మద్దతుదారులైన ఇద్దరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు గైర్హాజరయ్యారు. వ్యక్తిగత కారణాల పేరిట తీర్మానానికి ముందే చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య తమ పదవులకు రాజీనామా చేశారు. అలాగే, సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మునిసిపల్ చైర్మన్ జయబాబుపై పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఇక్కడ మొత్తం 15 వార్డులు ఉండగా.. 2020లో జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి ఏడుగురు, కాంగ్రెస్ నుంచి ఏడుగురు, సీపీఎం నుంచి ఒకరు గెలుపొందారు. తాజా రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ నుంచి 10 మంది, సీపీఎం నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. మంగళవారం ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి హాజరైన 13 మందీ చేతులెత్తి మద్దతు తెలిపారు. దీంతో చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం నెగ్గినట్లు ప్రిసైడింగ్ అధికారి, హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ప్రకటించారు. ఎన్నికల సంఘం నుంచి అనుమతి వచ్చిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని తెలిపారు. భువనగిరి, నేరేడుచర్ల మునిసిపాలిటీల్లో చైర్మన్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించడం గమనార్హం. ఇక, కొత్తగూడెం మునిసిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని తొలగించేందుకు అవిశ్వాస తీర్మానానికి అవకాశం కల్పించాలని కోరుతూ 22 మంది కౌన్సిలర్లు మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ డా. ప్రియాంక అలాకు వినతి పత్రం అందజేశారు. అలాగే, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేటలోనూ అవిశ్వాసానికి రంగం సిద్ధమవుతోంది. 2020లో జరిగిన ఎన్నికల్లో ఇక్కడ కాంగ్రెస్ నుంచి ముగ్గురు సభ్యులే గెలిచారు. వారిలో ఒకరు బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ తరఫున 19 మంది, బీజేపీ తరఫున 16 మంది గెలిచారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ముగ్గురు బీఆర్ఎస్, ఒక ఇండిపెండెంట్, మరో బీజేపీ సభ్యుడు కాంగ్రెస్‌లో చేరారు. దాంతో, ఆ పార్టీ బలం ఏడుకు చేరింది. బీజేపీకి ప్రస్తుతం 14 మంది సభ్యులు ఉన్నారు. తాజాగా, కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ప్రతిపాదిస్తున్న అవిశ్వాస తీర్మానానికి బీఆర్ఎస్‌లోని మెజారిటీ సభ్యులు కూడా అంతర్గతంగా మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం. అవిశ్వాసం నెగ్గితే బీజేపీకి మేయర్, కాంగ్రెస్‌కు డిప్యూటీ మేయర్ పదవి ఇవ్వాలని ఒప్పందం సైతం చేసుకున్నట్లు తెలిసింది.



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మునిసిపాలిటీలో అవిశ్వాసానికి మద్దతుగా చేతులెత్తిన కౌన్సిలర్లు

యువకుడి చేతిలో పేలిన బాణసంచా

నేరేడుచర్లలో అవిశ్వాస తీర్మానం నెగ్గిన తర్వాత బయట కొందరు యువకులు బాణసంచా కాల్చారు. నేరేడుచర్లలోని రాజీవ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ కార్యకర్త అరిగెల రవి బాణసంచా కాల్చుతుండడంతో పొరపాటున అది చేతిలో పేలడంతో కుడిచేతి వేళ్లు తెగిపోయాయి. ప్రాథమిక చికిత్స అనంతరం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి, అక్కడి నుంచి హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు.

అవిశ్వాసాలకు వ్యతిరేకంగా అప్పీళ్లు

- హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన మునిసిపల్ చైర్‌పర్సన్‌లు
- ప్రభుత్వానికి నోటీసులు జారీ



హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాలను అడ్డుకోవాలని కోరుతూ పలు మునిసిపాల్టీల చైర్‌పర్సన్‌లు, నగరాల మేయర్‌లు హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించారు. ఇప్పటికే సింగిల్ జడ్జి వీరి పిటిషన్‌లను కొట్టేయడంతో ఆ తీర్పుపై డివిజన్ బెంచ్‌లో అప్పీళ్లు దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్‌ల ధర్మాసనం ఈ పిటిషన్‌లను మంగళవారం విచారణకు స్వీకరిస్తూ ప్రభుత్వానికి నోటీసులు జారీచేసింది. తమపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన ప్రక్రియను అడ్డుకోవాలని కోరుతూ సదాశివపేట మునిసిపల్ చైర్‌పర్సన్ పి. జయమ్మ, జనగాం మునిసిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, అందోల్‌జోగిపేట మునిసిపల్ చైర్‌పర్సన్ గూడెం మల్లయ్య, ఆలేరు మునిసిపల్ చైర్‌పర్సన్ వి. శంకరయ్య, జవహర్‌నగర్ మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ మేకల కావ్య హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. పిటిషనర్‌ల తరఫున సీనియర్ న్యాయవాది కె. వివేక్ రెడ్డి వాదనలు వినిపిస్తూ తెలంగాణ మునిసిపాల్టీస్ యాక్ట్ - 2019 సెక్షన్ 37లో అవిశ్వాస తీర్మానాన్ని ఎలా ఆమోదించాలన్న విధానాన్ని పేర్కొనలేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాల్సిన తదుపరి చర్యల ప్రస్తావన లేదని తెలిపారు. అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు సంబంధించిన స్పష్టమైన రూల్స్ ఆమోదం పొందే వరకు అప్పీలుదారులపై అవిశ్వాస తీర్మానం పెట్టడం చెల్లదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాల్టీస్ యాక్ట్ - 1965లోని సెక్షన్ 46కు విరుద్ధంగా కొత్త మునిసిపాల్టీ చట్టంలోని సెక్షన్ 37 ఉందని వివరించారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం వివరణ ఇవ్వాలని పేర్కొంటూ మునిసిపల్‌శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, డైరెక్టర్ కం కమిషనర్, మునిసిపాల్టీలు ఉన్న ఆయా జిల్లాల కలెక్టర్‌లకు నోటీసులు జారీచేసింది. తదుపరి విచారణను ఈనెల 29కి వాయిదా వేసింది.

ఈ నెలాఖరులోనే

'అసెంబ్లీ సమీక్షలు'

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిర్ణయం

గులాబి బాసును కలిసిన కేటీఆర్, హరీశ్

పార్లమెంట్ స్థానాల సమీక్షపై నివేదిక అందజేత

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షను ఈ నెలాఖరులోనే నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ ఈ మేరకు కేటీఆర్, హరీశ్‌రావుకు నిర్దేశించారు. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా బీఆర్ఎస్ సమీక్షలు సోమవారంతో ముగిశాయి. ఈ సమీక్షల్లో పలువురు నేతలు, కార్యకర్తల నుంచి వచ్చిన సలహాలు, సూచనలతో కూడిన నివేదికను ఇద్దరు నేతలు కేసీఆర్‌కు అందించారు. మంగళవారం వారిద్దరూ ఎర్రవల్లిలోని ఫాంహౌస్‌కు వెళ్లి కేసీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ స్థానాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షలపై చర్చ జరిగింది. ఈ సమీక్షలను ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించాలని అనుకున్నా దాన్ని ఇంకొంత ముందుకు జరపాలని నిర్ణయించారు. ఈ నెలాఖరు నుంచే వాటిని ప్రారంభించాలని దానికి తగిన కార్యచరణ రూపొందించుకోవాలని కేసీఆర్ సూచించారు. ఈ సమీక్షలు ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోనే జరపాలని అనుకున్నారు. కేటీఆర్, హరీశ్‌రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలు హాజరవుతారు.

గొర్రెల స్కాం నిందితుడికి

హైకోర్టులో ఎదురుదెబ్బ

- క్వాష్ పిటిషన్ డిస్మిస్

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): గొర్రెల పెంపకం స్కాంలో నిందితునిగా ఉన్న మేడ్చల్ జిల్లా పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ముంత ఆదిత్య కేశవ సాయికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. గొర్రెల పెంపకం పథకంలో అవినీతికి పాల్పడ్డారని, అక్రమంగా తప్పుడు ఖాతాల్లోకి నిధులను మళ్లించారంటూ గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయడానికి మంగళవారం హైకోర్టు నిరాకరించింది. ఈ కేసుతో తనకు ఎటువంటి సంబంధం లేదని, గొర్రెల ఫిట్‌నెస్ పరిశీలన, సర్టిఫికెట్‌ల జారీ వంటి తనకు కేటాయించిన విధులను మాత్రమే తాను నిర్వహించానని ఆయన తెలిపారు. నిధులకు సంబంధించిన ఏ బాధ్యతలు తనకు లేవని, అందువల్ల కేసును కొట్టివేయాలని కోరుతూ ఏ-4గా ఉన్న ఆయన హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మాధవీదేవి ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తర ఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ గత ఏడాది ఆగస్టులో లావాదేవీలు జరిగితే అదే ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత కేసు పెట్టారని పేర్కొన్నారు. ఈ కేసులో ఏ-1పై కఠిన చర్యలు తీసుకోవద్దని ఇదే హైకో ర్టు ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో తనకు సైతం అవే ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ఏసీబీ తరఫున న్యాయవాది విద్యాసాగర్ రావు వాదనలు వినిపిస్తూ.. గొర్రెల ట్యాగింగ్, లోడింగ్, ఫొటోగ్రఫీ, పోర్టల్‌లో వివరాల నమోదు వంటి విధులకు పిటిషనర్ బాధ్యుడని తెలిపారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. సోమవారం సాయంత్రమే ఈ కేసును ఏసీబీకి అప్పగించినట్లు ప్రభుత్వం పేర్కొందని, ఈ దశలో జోక్యం చేసుకోవడం భావ్యం కాదని పేర్కొంటూ క్వాష్ పిటిషన్‌ను డిస్మిస్ చేస్తున్నట్లు ప్రకటించింది.

కాంగ్రెస్‌లో పోటాపోటీ!

లోక్‌సభ అభ్యర్థుల ఎంపిక కసరత్తు ముమ్మరం.. నెలాఖరులో పీఈసీ భేటీ.. 2, 3 పేర్లు కేంద్రానికి

- ఖమ్మం నుంచి అయితే సోనియా.. లేకుంటే నువ్వా.. నేనా?
- రేసులో రేణుకా చౌదరి, పొంగులేటి సోదరుడు, ఇతరులూ
- నల్లగొండ, భువనగిరిల్లో ముగ్గురు నేతల ప్రయత్నాలు
- మల్కాజిగిరి సీటుపై కుసుమ్, మైనంపల్లి, ఇతరులూ ఆశ
- నిజామాబాద్‌లో దిల్ రాజు?
- వరంగల్‌లో అద్దంకి దయాకర్?

హైదరాబాద్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 నియోజకవర్గాల్లో కనీసం 12 సీట్లు గెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉన్న కాంగ్రెస్ పార్టీ.. ఆ దిశగా దీటైన అభ్యర్థుల ఎంపికపై కసరత్తును ముమ్మరం చేసింది. సామాజిక సమీకరణలు, గెలుపు అవకాశాలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పరిగణనలోకి తీసుకుని పార్టీ ముఖ్య నాయకులు ప్రాథమికంగా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. నెలాఖరులో జరిగే ప్రదేశ్ ఎన్నికల కమిటీ(పీఈసీ) సమావేశంలో చర్చించి.. నియోజకవర్గానికి ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున పేర్లను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపనున్నట్లు చెబుతున్నారు. వీటిలో ఖమ్మం స్థానానికి పోటీ తీవ్రంగా ఉంది. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి పోటీ చేయాలంటూ ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీని కోరుతూ టీపీసీసీ ఇప్పటికే తీర్మానాన్ని ఆమోదించి పంపిన సంగతి తెలిసిందే. ఆరోగ్య పరిస్థితుల రీత్యా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయాలా.. వద్దా అన్న సందిగ్ధంలో సోనియా ఉన్నట్లు చెబుతున్నారు. పోటీకి ఆమె అంగీకరిస్తే ఖమ్మం నుంచే పోటీ చేయించాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ఒక స్పష్టతకు వచ్చింది. ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలని ఆమె నిర్ణయించుకుంటే ఇక్కడ అభ్యర్థిగా ఎవరిని ఎంపిక చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఖమ్మం టికెట్ తనకే దక్కుతుందన్న ధీమాతో కేంద్ర మాజీ మంత్రి రేణుకా చౌదరి ఉన్నారు. మరోవైపు, తన సోదరుడు ప్రసాద్‌రెడ్డికి ఖమ్మం టికెట్ ఇప్పించుకునేందుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాకు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ వ్యాపారవేత్త వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ దక్కని మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వర్‌రావు, పాలేరు నియోజకవర్గ నేత రాయల నాగేశ్వర్‌రావు తదితరులూ తమవంతు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట టికెట్ దక్కని పటేల్ రమేశ్ రెడ్డికి లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ టికెట్ హామీ ఇచ్చారు. ఇక్కడి నుంచి పోటీకి తాను సిద్ధమని మాజీ మంత్రి జానారెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఆయనకు నల్లగొండ టికెట్ ఇస్తే.. రమేశ్ రెడ్డిని భువనగిరి నుంచి పోటీ చేయించే అవకాశం ఉన్న ట్లు పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కానీ, భువనగిరి టికెట్‌పైనే ఆశలు పెట్టుకుని టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్ రెడ్డి కొద్ది నెలలుగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటనలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ, భువనగిరి సీట్లు ఎట్లా సర్దుబాటు చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. మల్కాజిగిరి నుంచి టీపీసీసీ మాజీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కుసుమ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు పేర్లు పరిశీలనలో ఉన్నాయి. వీరిద్దరూ కాకుండా అనూహ్యంగా కొత్త పేర్లు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంది. దావోస్ పర్యటనకు సీఎం రేవంత్ రెడ్డి వెళ్లే ముందు సదరు నేతలు ఆయన్ను కలిసి మల్కాజిగిరి సీటును తమకు కేటాయించాలంటూ కోరారు. ఆ నియోజకవర్గం ఇన్‌చార్జిగా ఉన్న తుమ్మల నాగేశ్వర్‌రావునూ వారు కలిసి అభ్యర్థించారు. హైదరాబాద్ నుంచి టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అజారుద్దీన్, పార్టీ నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబ్‌నగర్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, ప్రముఖ ఫార్మా కంపెనీ అధినేత ఒకరి పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. నిజామాబాద్ నుంచి ప్రముఖ సినీ నిర్మాత దిల్‌రాజు పేరు ప్రధానంగా పరిశీలిస్తున్నారు. జహీరాబాద్ నుంచి సురేశ్ షెట్కార్, మహబూబాబాద్ నుంచి కేంద్ర మాజీ మంత్రి బలరాం నాయక్ పేర్లు పరిశీలనలో ఉన్నాయి. మహబూబాబాద్ సీటును లంబాడాలకు కేటాయిస్తున్న నేపథ్యంలో ఆదిలాబాద్ సీటును ఆదివాసీ నేతకు కేటాయించే అవకాశం ఉంది. ఇక, ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గాలకు సంబంధించి నాగర్‌కర్నూల్ నుంచి ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, వరంగల్ నుంచి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వివేక్ కుమారుడు వంశీ పేర్లు ప్రధానంగా పరిశీలిస్తున్నారు.



రేపు బూత్ లెవల్ ఏజెంట్లతో ఖర్గే సమావేశం

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధమవుతున్న కాంగ్రెస్.. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన బూత్ లెవల్ ఏజెంట్లతో గురువారం ఎల్బీ స్టేడియంలో సమావేశం నిర్వహిస్తోంది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సమావేశం జరగనుంది. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పార్టీ ముఖ్య నేతలూ పాల్గొననున్న ఈ భేటీలో లోక్‌సభ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై బూత్ లెవల్ ఏజెంట్లకు దిశానిర్దేశం చేయనున్నారు. సమావేశానికి తరలి రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం వారికి పిలుపునిచ్చారు.

తెలంగాణలోనే రిచెస్ట్.. రంగారెడ్డి జిల్లా

2,3 స్థానాల్లో హైదరాబాద్, సంగారెడ్డి

తలసరి ఆదాయం ఆధారంగా గుర్తింపు

తెలంగాణ ఎకానమీ -2023 నివేదిక

హైదరాబాద్, జనవరి 23 : రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాగా రంగారెడ్డి జిల్లా నిలిచింది. తెలంగాణ ఎకానమీ-2023 పేరిట రాష్ట్ర ప్రణాళికా విభాగం ఓ నివేదిక విడుదల చేసింది. ఇందులో తలసరి ఆదాయం ప్రకారం రాష్ట్రంలోనే అత్యంత ధనిక జిల్లాల జాబితాను పేర్కొంది. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన జిల్లాల జాబితాలో రంగారెడ్డి, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాలు వరుసగా తొలి మూడు స్థానాల్లో ఉన్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, నల్లగొండ, మహబూబ్‌నగర్, మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలు వరుసగా ఆ తర్వాతి స్థానాలు దక్కించుకున్నాయి.

తెలంగాణ ఎకానమీ-2023 ప్రకారం రంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ.8,15,996. రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ జిల్లా తలసరి ఆదాయం రూ. 4,03,214. మూడో స్థానంలో నిలిచిన సంగారెడ్డి జిల్లా తలసరి ఆదాయం రూ. 3,08,166గా ఉంది. ఈ గణాంకాల ప్రకారం హైదరాబాద్ వాసుల కంటే రంగారెడ్డి జిల్లా వాసులే ఎక్కువ ఆదాయం ఆర్జిస్తున్నారు. ఐటీ హబ్ కారణంగానే రంగారెడ్డి రిచెస్ట్ జిల్లాగా మారిందని నిపుణులు చెబుతున్నారు. స్థూల జిల్లా దేశీయోత్పత్తి (జీడిడిపి) పరంగా కూడా తెలంగాణలోని జిల్లాల జాబితాలో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. జిల్లా తలసరి ఆదాయం ఆ ప్రాంతంలోని వ్యక్తుల సంవత్సర సగటు ఆదాయాన్ని తెలియజేస్తోంది. ఇక, తలసరి ఆదాయం ఆధారంగా దేశంలో టాప్-10 ధనిక రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మూడో స్థానంలో ఉంది. ఈ జాబితాలో సిక్కిం మొదటి స్థానంలో ఉండగా.. గోవా రాష్ట్రం రెండో స్థానంలో ఉంది.

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి : లక్ష్మారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అడవిదేవుల పల్లి, జనవరి 23: రానున్న వేసవికాలంలో మండలంలోని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అధికారులను ఆదేశించారు. మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ధనావత్ బాలాజీనాయక్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి ఉన్నందున వేసవికాలంలో అలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో కరెంట్ కోతలు ఎక్కువగా ఉన్నాయని, సంబంధిత విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు సమస్యను పరిష్కరించాలన్నారు. అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. దున్నపోతుల గండి లిఫ్టును పూర్తి చేసేందుకు సంబంధిత మంత్రితో మాట్లాడి పరిష్కరిస్తానని అన్నారు. సమావేశంలో ఎంపీడీవో మసూద్ షరీఫ్, తహసీల్దార్ సురేష్‌కుమార్, ఆర్ఐ ఠాకూర్ రామకృష్ణ, ఎంపీటీసీ కుర్ర కాంతికృష్ణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి, సర్పంచులు నాగేంద్ర, సైదమ్మ, పకీరా, బాలునాయక్, ప్రియాంక, డాక్టర్ ఉపేందర్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

ఓటు నమోదుకు విస్తృత కార్యాచరణ : ఆర్డీవో

మిర్యాలగూడ, జనవరి 23: పట్టభద్రుల ఓటు నమోదుకు విస్తృత కార్యాచరణ చేపడుతున్నట్లు ఆర్డీవో బి.చెన్నయ్య తెలిపారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రాడ్యుయేట్లు ఓటు నమోదు చేసుకోవడానికి ఫిబ్రవరి 6వ తేదీ వరకు మాత్రమే గడువు ఉందని సూచించారు. పట్టభద్రుల్లో అవగాహన కల్పించి ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేందుకు డివిజన్ పరిధిలో పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం కింద మిర్యాలగూడ డివిజన్‌లో 463 పోలింగ్ బూత్ నుంచి 490 బూత్ వరకు 28 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు. గత ఎన్నికల్లో డివిజన్‌లో 29,279 మంది ఓటర్లు ఓటు హక్కును నమోదు చేసుకోగా జనవరి 23 వరకు కేవలం 5109 మంది మాత్రమే దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. పట్టభద్రులందరూ స్వచ్ఛందంగా ఫారం-18 ద్వారా ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బెల్ట్‌షాపులతో పెరుగుతున్న నేరాలు : ఐద్వా



సమావేశంలో మాట్లాడుతున్న పాలడుగు ప్రభావతి

నల్లగొండటౌన్, జనవరి 23: విచ్చలవిడి మద్యంతో జిల్లాలో నేరాలు పెరిగిపోతున్నాయని, తక్షణమే యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం బెల్టు షాపులను ఎత్తివేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో 'విచ్చలవిడి బెల్టుషాపులు-పెరుగుతున్న నేరాలు' అనే అంశంపై మంగళవారం ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన విచ్చలవిడి బెల్ట్‌షాపుల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వయస్సుల వారు మద్యానికి బానిసలై మహిళలపై అకృత్యాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ ప్రభావం విపరీతంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వాటిపై ప్రత్యేక దృష్టి సారించి నియంత్రించాలని కోరారు. సమావేశంలో ఐద్వా నాయకురాళ్లు జిట్ట సరోజ, అరుణకుమారి, గోవర్ధన, చేనబోయిన నాగమణి, తుమ్మల పద్మ, ఇందిర, సుల్తానా, మంజుల, వర్ణ, పుష్ప, సంధ్య పాల్గొన్నారు.

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు

నల్లగొండ టౌన్, జనవరి 23: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం లోకేష్ అహర్నిషలు కష్టపడి పనిచేస్తున్నారని, వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసినట్లు కొనియాడారు. ఈ వేడుకల్లో నాయకులు నాగరాజు, మధుసూదన్‌రెడ్డి, స్వరాజ్, వెంకటయ్య, తిరుపతయ్య పాల్గొన్నారు.

గొర్రెల పంపిణీలో అవినీతిపై న్యాయ విచారణ చేపట్టాలి

చండూరు, జనవరి 23: గొల్ల కురుమలకు గొర్రెల పంపిణీలో రూ.వెయ్యి కోట్లకు పైగా భారీ అవినీతి కుంభకోణం జరిగిందని, వాటిపై న్యాయ విచారణ చేపట్టాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్యయాదవ్ డిమాండ్ చేశారు. చండూరు మండలకేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి, రెండో విడతలో నాలుగున్నర లక్షలకు పైగా యూనిట్లకు పంపిణీ చేసిన దాంట్లో ఒక్కో యూనిట్‌కు రూ.50వేలు చొప్పున అక్రమాలు జరిగాయని ఆరోపించారు. రెండో విడత కోసం డీడీలు కట్టిన వారికి నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌నాయుడు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సమావేశంలో నాయకులు ఎర్రజెల్ల లింగయ్య, గంట అంజయ్య, బోడ బిక్షం, కొలుకులపల్లి యాదయ్య, కావలి బిక్షం, సాయం రాములు, కనకయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి పున్న కైలాష్ నేత



మంత్రి ఉత్తమ్‌ను కలిసిన కాంగ్రెస్ జడ్పీ ఫ్లోర్‌లీడర్ శోభారాణిఏవిరెడ్డి

స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ పాత్ర వెలకట్టలేనిది

● *జిల్లాలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి*



నల్లగొండలో నేతాజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్డీవో రవి, మునిసిపల్‌చైర్మన్ రమేష్‌గౌడ్

నల్లగొండటౌన్, జనవరి 23: భారత స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర వెలకట్ట లేనిదని జనగణమన ఉత్సవ సమితి అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్, నల్లగొండ ఆర్డీవో రవి అన్నారు. మంగళవారం నేతాజీ జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి ఆజాద్ హిందూ ఫౌజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ దేశంలోనే తొలిసారి ఆజాద్ హిందు ఫౌజ్ పేరుతో సైన్యాన్ని ఏర్పాటు చేసి బ్రిటీష్ ప్రభుత్వంపై ప్రత్యక్ష యుద్ధం ప్రకటించారని అన్నారు. దేశాన్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు, పోరాటాలు కూడా చేయాలని అన్నారు. చివరి వరకు దేశం కోసమే బతికిన సుభాష్ చంద్రబోస్ మరణం మాత్రం నేటికీ మిస్టరీగానే మిగిలిపోయిందన్నారు. అంతేకాకుండా జిల్లాలోని పలు మండలకేంద్రాల్లో సుభాష్ చంద్రబోస్‌కు ఘనంగా నివాళులర్పించారు. చిట్యాలలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో, అనుముల మండలం నాయుడుపాలెం గ్రామంలో పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందా సైదులురావుగౌతమ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కొండమల్లేపల్లి జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్‌ఎం చెరుపల్లి శ్రీనివాసులు సుభాష్‌చంద్రబోస్ జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. తిరుమలగిరి(సాగర్) మండలంలోని అల్వాల ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం రాపోలు పరమేష్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నల్లగొండలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చొల్లేటి ప్రభాకర్, అదనపు ఎస్పీ విఠల్‌రెడ్డి, మునిసిపల్ చైర్మన్ అబ్బగోని రమేష్, జనగణమన ఉత్సవసమితి ప్రధాన కార్యదర్శి కొలనుపాక రవికుమార్, సహాయ అధ్యక్షుడు దోసపాటి శ్రీనివాస్, చందా శ్రీనివాస్, పోలా జనార్దన్, నాగేందర్, శ్యాంసుందర్‌రెడ్డి, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

మిర్యాలగూడ, నిడమనూరు జనవరి 23: మైనార్టీ బాలికల పాఠశాల, కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మిర్యాలగూడ, నిడమనూరు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం.అరుణకుమారి, పాఠశాల ప్రిన్సిపాల్ పాశం వెంకట్‌రెడ్డి తెలిపారు. 5వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు అడ్మిషన్ల కోసం ఈ నెల 18 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 5వ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, నాన్‌మైనార్టీలకు 20సీట్లు కేటాయించినట్లు తెలిపారు. ఎస్సీలు 5, బీసీలు 10, ఎస్టీలు 3, ఓసీ విద్యార్థులకు 2సీట్లు కేటాయించినట్లు తెలిపారు. 6,7,8 తరగతుల్లో బ్యాక్‌లాగ్ మైనార్టీ సీట్లను భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇంటర్ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో ప్రతీ గ్రూపులో ప్రథమ సంవత్సరంలో 40 సీట్లు ఉన్నాయని తెలిపారు. వీటిలో 10సీట్ల చొప్పున మైనార్టీయేతర విద్యార్థులకు కేటాయించినట్లు తెలిపారు. ఆసక్తి గలవారు ఆన్‌లైన్, టీఎంఆర్ఈఎల్ఎస్ మొబైల్ యాప్ ద్వారా కాని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు పాఠశాలలో నేరుగా సంప్రదించాలని వారు కోరారు.

పట్టభద్రులు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ, జనవరి 23: దేవరకొండ నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. పట్టణంలోని ఓ పాఠశాలలో మంగళవారం పట్టభద్రులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. సమావేశంలో దేవరకొండ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, పీసీసీ సభ్యులు జాల నర్సింహరెడ్డి, డాక్టర్ వేణుధర్‌రెడ్డి, పున్న వెంకటేష్, వెంకటయ్యగౌడ్, రాంసింగ్ పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలి

చింతపల్లి: అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలకు జవాబుదారీగా పనిచేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో హైవోల్టేజీ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు వైద్యసిబ్బంది అందుబాటులో ఉండకపోవడం, అంబులెన్స్ సౌకర్యం లేకపోవడాన్ని పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో పేద ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు అందుబాటులో ఉండడంతో పాటు ప్రభుత్వ పథకాలను అందరికీ అందించాలని సూచించారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని మంచినీటి సమస్యతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని, వైద్యసిబ్బంది ఆయన ఆదేశించారు. లేనిచో చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అంబులెన్స్‌ను త్వరలోనే చింతపల్లిలో ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ నెల 31వ తేదీతో సర్పంచుల పదవీకాలం ముగుస్తుండటంతో సర్పంచులను ఘనంగా సన్మానించారు. చింతపల్లి ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులతో పాటు ఎస్సీ కమిటీ హాల్ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ కొండూరు భవానీపవన్‌కుమార్, జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ యాచారపు యాదయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటయ్య, ఎంపీడీవో రాజు, తహసీల్దార్ శంషుద్దీన్, పంచాయతీరాజ్ డీఈ జీవన్‌సింగ్, ఎంఈవో గురువారావు, అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

మాకు న్యాయం చేయాలి

● *ఎస్పీ, పోస్టల్ సూపరింటెండెంట్‌ను కలిసిన బాధితులు*

నాగార్జునసాగర్, జనవరి 23: తమకు న్యాయం చేయాలని నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీ సబ్ పోస్టాఫీసులో దాచుకున్న డబ్బులు పోగొట్టుకున్న బాధితులు కోరారు. సబ్ పోస్టాఫీసులో దాచుకున్న రూ.కోటికి పైగా సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ కాజేసిన విషయం విదితమే. బాధితులు నల్లగొండ జిల్లాకేంద్రంలో ఎస్పీ చందన దీప్తి, పోస్టల్ సూపరింటెండెంట్ అశోక్‌రెడ్డిని మంగళవారం కలిసి వినతిపత్రాలు అందజేశారు. సంఘటన జరిగి రెండు నెలలు కావొస్తున్నా ఇప్పటి వరకు పోస్టల్ అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దాచుకున్న డబ్బులు పోవడంతో తాము మానసికంగా కుంగిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్ పోస్ట్ మాస్టర్ రామకృష్ణ కాజేసిన తమ డబ్బులను ఇప్పించాలని బాధితులు కోరారు. న్యాయం చేస్తామని పోస్టల్ సూపరింటెండెంట్ అశోక్‌రెడ్డి హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధితులు సంపూర్ణమ్మ, మల్లేశ్వరి, చెన్నయ్య, శివ, హనుమంతు, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎడమకాల్వకు నీటిని విడుదల చేయాలి

● *మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి*



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, జనవరి 23: నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఎగువ నుంచి వరద రాకపోవడం, వర్షాలు లేకపోవడంతో సాగర్ జలాశయం ఆయకట్టు పరిధిలోని మొదటి పంటకు సాగునీరు విడుదల చేయక 50శాతమే రైతులు వరి సాగు చేశారన్నారు. ప్రస్తుతం యాసంగిలో మరింతగా తగ్గి 30శాతమే సాగు చేశారని తెలిపారు. బోర్లు, చెరువులు, కుంటల ఆధారంగా వరి సాగుచేస్తున్న రైతులు వేసిన కొద్దిపాటి పంటనైనా కాపాడుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యాసంగి వరి సేద్యం ప్రస్తుతం మధ్య దశలో ఉందని, భూగర్భ జలాలు తగ్గి బోర్లు పోయక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ జలాశయంలో 520.30అడుగుల నీరు ఉన్నందున మరో 10టీఎంసీల నీటిని ఉపయోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఎడమ కాల్వ ద్వారా 10 రోజులు సాగర్ నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. దీనివల్ల తాగునీటికి ఇబ్బంది ఉండదని, భూగర్భజలాలు పెరిగి పంటలకు సాగునీరు అందుతుందన్నారు. కుడికాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మూడుసార్లు నీటి విడుదల చేసి సాగునీటి సమస్యను పరిష్కరించిందని అన్నారు. ఎగువ రాష్ట్రం కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నందున తెలంగాణ ప్రభుత్వంతో చర్చించి ఆల్మట్టి నుంచి దిగువకు కొంత నీటిని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం స్పందించి 10రోజుల పాటు ఎడమకాల్వకు సాగర్ నీటిని విడుదల చేయాలని రంగారెడ్డి డిమాండ్ చేశారు. 40నిమిషాల పాటు ధర్నా చేసిన అనంతరం ఆర్డీవోకు చెన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ ఆందోళనలో సీపీఎం నాయకులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్‌చంద్ర, రవినాయక్, మల్లు గౌతంరెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రాంమూర్తి, రెమిడాల పరశురాములు, ఎండి.అంజద్, వినోద్‌నాయక్, శశిధర్‌రెడ్డి, కంచర్ల ఊర్మిల, గుణగంటి రామచంద్ర, వీరారెడ్డి, కోడిరెక్క మల్లయ్య, సైదులు, సైదానాయక్, వదూద్, జగన్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

● *ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి*

మర్రిగూడ, జనవరి 23: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండలంలోని కేతేపల్లి, మేళ్లవాయి, పులికుంట్ల, సుంకిశాల, తెల్లవానికుంట గ్రామంలో నిర్మించిన పక్క గ్రామపంచాయతీ నూతన భవనాలతో పాటు పసునూరు, నర్సింహులగూడెంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, పసునూర్ గ్రామంలో పోగుల గోవర్ధన్‌రెడ్డి జ్ఞాపకార్థం ఆ గ్రామ సర్పంచ్ పోగుల దివ్యారెడ్డి నూతనంగా నిర్మించిన బస్‌షెల్టర్ ఆయన ప్రారంభించారు. అంతేకాకుండా రూ.2.99 కోట్లతో బండాతిమ్మాపురం నుంచి పగిడిపల్లి మీదుగా పాతమీదిగూడెం హైలెవల్ వంతెనను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను నిర్మించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రజని, జడ్పీటీసీ ఏవీరెడ్డి, వైద్యాధికారి ఖాన్, ఎంపీడీవో శేషకుమార్, తహసీల్దార్ దేవాసింగ్, నాయకులు బిక్షం పాల్గొన్నారు.

ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత



గట్టుప్పల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

నిడమనూరు, చండూరు రూరల్, అడవిదేవులపల్లి, గట్టుప్పల్, మాడ్గులపల్లి, చండూరు, జనవరి 23: ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత అని ఐసీడీఎస్ అధికారులు అన్నారు. పాఠశాలలు, కేజీబీవీల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారత, బాలబాలికలకు పౌష్టికాహారం, ఆడపిల్లల ఆరోగ్యం, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు వివరించారు. బాల్యదశలో శరీరంలో వచ్చే మార్పుల గురించి కిశోర బాలికలకు తెలియజేశారు. బాల్య వివాహాల వల్లన కలిగే అనర్థాల గురించి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. లింగ వివక్షత, బాలికల అక్రమరవాణా, పోషణ వంటి అంశాలపై కిశోర బాలికలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళలు, బాలికలు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

● నిడమనూరు మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల, కేజీబీవీల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ సీడీపీవో గంధం పద్మావతి, సూపర్‌వైజర్ సైదాబేగం, జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం నర్సిరెడ్డి, కేజీబీవీ ఎస్‌వో పద్మారాణి, రాజేశ్వరి, వహీదా పాల్గొన్నారు.

● చండూరు మండలంలోని ఉడుతలపల్లి, కోటయ్యగూడెం, పడమటితాళ్ల అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో సీడీపీవో కవిత, ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్‌వైజర్ సుజాత, అంగన్‌వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత, విజయనిర్మల, సునీత పాల్గొన్నారు.

● అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి, ప్రిన్సిపాల్ అబ్బాస్‌అలీ, పీఈటీ, అంగన్‌వాడీ టీచర్లు నారాయణమ్మ, శోభ, రమాదేవి, మణెమ్మ, రేణుక, కిశోర బాలికలు పాల్గొన్నారు.

● గట్టుప్పల్ గ్రామంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో సూపర్‌వైజర్ శివేశ, హెచ్‌ఎం జి.యాదయ్య, అంగన్‌వాడీ టీచర్ టి.రమ, సీహెచ్. జయలక్ష్మి, ఎం.సుజన, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

● మాడ్గులపల్లి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జె.నాగమణి, పి.రజిని మాట్లాడుతూ ఆడపిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదిగేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వేణుగోపాల్, ఉపాధ్యాయులు ఉమ, అరుణ, అంగన్‌వాడీ టీచర్లు రాజ్యం, అరుణ పాల్గొన్నారు.

● చండూరు పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఐసీడీఎస్ మునుగోడు సీడీపీవో కవిత బాల్య వివాహాలు, నిరక్ష్యరాస్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో వెంకటమ్మ, సూపర్‌వైజర్లు సుజాత, అంగన్‌వాడీ టీచర్లు కేదారి, జగదీశ్వరి, సునీత, విజయనిర్మల, అస్మాబేగం, మణెమ్మ, శారద, మౌనిక పాల్గొన్నారు.

గుండెపోటుతో డీసీపీ కుమారుడి మృతి

● *హాలియా మండలం పంగవానికుంటలో అంత్యక్రియలు*

రెజిమెంటల్‌బజార్, జనవరి 23 (ఆంధ్రజ్యోతి): మాదాపూర్, సెంట్రల్ జోన్ డీసీపీగా పనిచేసి ప్రస్తుతం పోస్టింగ్ కోసం వెయిటింగ్‌లో ఉన్న ఎం.వెంకటేశ్వర్లు రెండో కుమారుడు చంద్రతేజ్ (28) గుండెపోటుతో మంగళవారం తెల్లవారుజామున కుందన్‌బాగ్‌లో మృతిచెందారు. గండిపేట సీబీఐటీ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తి చేసిన చంద్రతేజ్ సొంతంగా బిజినెస్ చేసుకుంటున్నాడు. మంగళవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో చంద్రతేజ్‌కు ఛాతిలో నొప్పి రావడంతో హుటాహుటిన ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్సపొందుతూ చంద్రతేజ్ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. చేతికి అందివచ్చిన కొడుకు అకాల మరణం చెందడంతో డీసీపీ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. చంద్రతేజ్ మృతదేహాన్ని డీసీపీ స్వగ్రామం హాలియా మండలం పంగవానికుంటకు తరలించారు. సొంతంగా బిజినెస్ చేస్తున్న చంద్రతేజ్ ఇటీవల సంక్రాంతికి పండుగ కానుకగా తన తండ్రికి కారును గిఫ్ట్‌గా ఇచ్చినట్లు సమాచారం. ఆ ఆనందం నుంచి తేరుకోకముందే తన కొడుకు అకాలమృతి చెందడంతో తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. డీసీపీ వెంకటేశ్వర్లుకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెద్ద కుమారుడు ఢిల్లీలో సివిల్స్‌కు సన్నద్ధమవుతున్నారు. ఇటీవలె కుమార్తెకు వివాహం చేశారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఖాయం'

రామగిరి, జనవరి 23: త్వరలోనే జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో పది నుంచి 12 సీట్లు బీజేపీవేనని ఆ పార్టీ మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని రెండు ఎంపీ సీట్లు బీజేపీ గెలవబోతుందని ధీమా వ్యక్తం చేశారు. పదేళ్లలో రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రూ.9.32 లక్షల కోట్లు ఇచ్చిందన్నారు. మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే రాష్ట్రంలో జాతీయ రహదారుల సంఖ్య రెట్టింపు అయిందని తెలిపారు. గల్లీలో ఎవరు ఉన్నా ఢిల్లీలో మాత్రం మోదీ ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని చెప్పారు. ఉమ్మడి జిల్లా ఓటర్లందరూ బీజేపీకి ఓటేసి బంగారు జిల్లాలాగా మార్చేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. బంగారు తెలంగాణ బీజేపీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పిన ఆరు గ్యారంటీల అమలు ఆరు మాసాల్లోనే తెలుస్తుందన్నారు. అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణంతో 500 ఏళ్ల ప్రజల కల సాకారమైందన్నారు. వచ్చే నెల 4న భువనగిరి, 14న నల్లగొండ పార్లమెంట్ పరిధి వారిని అయోధ్యకు ప్రత్యేక రైళ్లలో తీసుకెళ్తున్నట్లు తెలిపారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, నాయకులు దాసోజు యాదగిరాచారి, దర్శనం వేణు, శ్రీనివాస్‌రెడ్డి, చింతా ముత్యాల రావు, పెరిక మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం...

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ ఆలయానికి మంగళవారం భక్తుల రద్దీ కొనసాగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొంతమంది భక్తులు బోనాలను సమర్పించారు. చీరసారె ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

గుర్రంపోడు: మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనారిటీ గురుకులంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయి మనోజ్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ మొహమ్మద్ ఫారూక్ తెలిపారు. ఎంపికైన సాయిమనోజ్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

కట్టంగూరు: టీఎస్‌యుటీఎఫ్ మండల మండల అధ్యక్షుడిగా బుస్సి రాంమోహన్, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాక ఉపాధ్యక్షులుగా ఐ. శ్రీనివాస్, రవి, కె.నాగలక్ష్మి, కోశాధికారిగా పోశం సైదులు ఎన్నికయ్యారు.

దేవరకొండ: దేవరకొండ పట్టణంలోని మద్దెలమ్మ తల్లి దేవాలయానికి పట్టణానికి చెందిన కాంశెట్టి నరేందర్‌వరలక్ష్మి దంపతులు వెండి కిరీటం బహూకరించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ప్రవీణ్‌శర్మ తెలిపారు.

కనగల్, శాలిగౌరారం: శాలిగౌరారం మండల కేంద్రంలో ఈ నెల 28వ తేదీన నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కమిటీ విస్తృతస్థాయి సమావేశానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు పగిళ్ల సైదులు, శాలిగౌరారం స్టడీ సర్కిల్ కన్వీనర్ రాగి రాకేష్‌కుమార్ కోరారు. ఆయా మండలాల్లో నిర్వహించిన సమావేశాల్లో సమావేశ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

హాలియా: బహుజన సమాజ్ పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శిగా అనుముల గ్రామానికి చెందిన తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌ను నియమితులయ్యారు. జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు యేకుల రాజారావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సాగర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

కనగల్: మండలంలోని దర్వేశిపురం గ్రామ అంగన్‌వాడీ సెంటర్-2 హెల్పర్ కడారి పిచ్చమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని సీడీపీవో నిర్మల, సూపర్‌వైజర్ శ్రీలత, అంగవాడీ టీచర్ అరుణ సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల నిమిత్తం మృతురాలి కుమారుడు వెంకన్నకు రూ.10 వేల ఆర్థికసాయం అందించారు.

మునుగోడు: మునుగోడు పోలీస్‌స్టేషన్‌ను నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. వివిధ రికార్డులను పరిశీలించారు. ఇక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. డీఎస్పీ వెంట చండూరు సీఐ వెంకటయ్య, మునుగోడు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఉన్నారు.

మిర్యాలగూడ: కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడిగా నూకల వేణుగోపాల్‌రెడ్డినే నియమించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, మునిసిపల్ కాంగ్రెస్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్‌రెడ్డి, గంధం రామకృష్ణ, శ్రీనివాస్, నాగలక్ష్మి తెలిపారు. మునిసిపల్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పట్టణ స్థితిగతులపై పట్టున్న వేణుగోపాల్‌రెడ్డినే కొనసాగించాలని కోరుతూ తీర్మానించారు.

మిర్యాలగూడ రూరల్: మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామంలో బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు పోతుగంటి కాశి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమగ్ర అభివృద్ధి, బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా బీఎల్‌ఎఫ్ పోరాడుతుందన్నారు. బీఎల్‌ఎఫ్ 6వ ఆవిర్భావ సభ హైదరాబాద్‌లోని ఓంకార్ భవన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గంజాయి విక్రేతల అరెస్ట్

నకిరేకల్: నకిరేకల్‌కు చెందిన వహిద్, కృష్ణ గంజాయి విక్రయిస్తుండటంతో వారిని మంగళవారం అరెస్ట్ చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు నకిరేకల్ సీఐ రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని నారాయణరెడ్డి ఫంక్షన్‌హాల్ సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఘటన స్థలానికి వెళ్లగా చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ముగ్గురు విద్యార్థులకు విక్రయిస్తుండగా వారి వద్ద నుంచి 600 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న ఇద్దరితో పాటు గంజాయి కొనుగోలు చేస్తున్న ముగ్గురు విద్యార్థులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్ చేసినట్లు సీఐ తెలిపారు. గంజాయి విక్రయిస్తున్న వారిని పట్టుకున్న ఎస్ఐలు సుధీర్ కుమార్, గోపికృష్ణ, పోలీస్ సిబ్బందిని సీఐ అభినందించారు.

జిల్లాలో నేడు...

నిడమనూరు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసీ) ఎన్నికను ఈ నెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ లోగిశెట్టి రంజిత తెలిపారు. ఈ ఎన్నికలో 6వ తరగతి నుంచి 8వ తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రమే పాల్గొనే అవకాశం ఉందన్నారు. పాఠశాలలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే ఎస్ఎంసీ ఎన్నికలో విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆమె సూచించారు.

నల్లగొండ టౌన్: జిల్లా కేంద్రంలోని 132/33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు త్రీఫేజ్ సరఫరాకు అంతరాయం తలెత్తనున్నట్లు విద్యుత్‌శాఖ ఎస్ఈ చంద్రమోహన్ తెలిపారు. నల్లగొండరూరల్, తిప్పర్తి, చండూరు, మునుగోడు, గట్టుప్పల్, మాడ్గులపల్లి, వేములపల్లి వ్యవసాయ వినియోగానికి విద్యుత్ నిలిపివేయనున్నందున రైతులు సహకరించాలని కోరారు.

దేవరకొండ: దేవరకొండలో బుధవారం దేవరకొండ మాజీ సర్పంచ్, కార్మిక నాయకుడు దివంగత హనుమంతు చంద్రన్న 19వ వర్ధంతిని నిర్వహించనున్నట్లు హనుమంతు చంద్రన్న ఫౌండేషన్ నిర్వాహకులు హనుమంతు వెంకటేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాఘవేందర్‌గౌడ్ తెలిపారు. చంద్రన్న అభిమానులు, కార్మికులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.